# ప్రజా పాలనలో సమన్యాయం

- నేటి నుండి పేదోళ్ల ఇంట్లో అభయహస్తం
- ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఆందోళన వద్దు.. అర్హులందరికీ పథకాలు వర్తిసాయి..
- అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి వేములు భారతి ప్రతాప్



**అశ్వారావుపేట, జనవరి02(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది పేద ప్రజల కోసమని అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి, అశ్వరావుపేట ఎంపీటీసీ వేముల భారతి ప్రతాప్ అన్నారు. పాలనపై నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేస్తున్నామని, డిసెంబరు 28 నుంచి ఈ నెల 6వ తారీకు వరకు జరుగుతున్న ప్రజా పాలనను ప్రజా పాలన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, ఈ కార్యక్రమం నిర్విగ్నంగా కొనసాగుతుందని, కావున ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని ఆమె అన్నారు. పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమం జరగుతోందని, దరఖాస్తుతో తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు జతచేసి అందజేయాలని సూచించారు. ప్రభుత్వం నుండి లబ్ధి పొందడానికి మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతి నెలా రూ.2500 ఆర్థిక సాయం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పథకం కింద రైతులకు ప్రతి ఏటా ఎకరానికి రూ.15,000, అదేవిధంగా వ్యవసాయ కూలీలకు సైతం 12 వేల రూపాయలను ప్రభుత్వం ఇవ్వబోతుందని అన్నారు. ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులైన వారికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం, చేయూత పథకం ద్వారా వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ల సైతం ప్రభుత్వం ఇవ్వబో తుందన్నారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులందరికీ ఇంటి వద్దకే వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. దరఖాస్తుదారులకు ఎటువంటి సందేహాలు ఉన్న అధికారులను అడిగి హెల్ప్ డెస్క్ వద్ద ఎటువంటి తప్పులు దొర్లకుండా దరఖాస్తులు పూర్తిచేసి అధికారులకు అందజేయాలని తెలిపారు.






## సింగరేణి సీ అండ్ ఎండిగా బలరాం నాయక్

### హర్షం వ్యక్తం చేసిన సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం

**కొత్తగూడెం, జనవరి02(కెరటం ప్రతినిధి)**

సింగరేణిలో డైరెక్టర్ అండ్ ఫైనాన్స్, డైరెక్టర్ పా అండ్ వెల్ఫేర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న బలరాం నాయక్ ఐఆర్ఎస్‌కు అదనంగా సీ అండ్ ఎండీగా బాధ్యతలు అప్పగించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కకి సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు దన్యవాదాలు తెలిపారు. సీఎండీగా బాధ్యతలు తీసుకున్న బలరాంన్ని నూతన బొగ్గు బావులు తీసుకురావాలని, సింగరేణికి రావాల్సిన బాకాయిలను తీసుకురావాలని, ఇప్పటి వరకు కార్మికుల పెండింగ్ సమస్యలు ఏవైతే డిస్మిస్ కార్మికులను (హైపవర్ కమిటీ) వన్ టైం సెటిల్‌మెంట్ కింద ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. మారుపేర్ల(సమ)తో ఉద్యోగం చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, అల్లుల విషయంలో జాప్యం జరిగిన ఉద్యోగ విషయంతో వారికి కూడ న్యాయం చేయాలని కోరారు. 35 సం.రాలు దాటి ఉద్మోగం రాని పిల్లలకు 40సం.ల వరకు అవకాశం ఇవ్వాలని కోరారు. అట్లాగే గిరిజన అధికారికి అత్యుత్తనమైన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించి నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక దన్యవాదాలు తెలియజేశారు. ఈ నియమా కాన్ని పూర్తికాలం చైర్మన్ కొనసాంగించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటి సీఎం భట్టికి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంఘం తరుపున కోరారు. బడుగు, బలహీన వర్గాలు ఎంతో కష్టపడి ఇందిరమరాజ్యం రావాటానికి తోడ్పడినామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జీఎం పర్సనల్ ఆర్ అండ్ పీఎం అందెల ఆనందరావు, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ మోరే రమేష్ కునూర్, బ్రాంచ్ కార్యదర్శి ఎం.సూరజ్, సెంట్రల్ వర్క్‌షాప్ ఫిట్ సెక్రెటరీ బాలరాజు, కార్పోరేట్ ఏరియా లైజన్ ఆఫీసర్ మాల కొండయ్య, కొత్తగూడెం ఏరియా లైజన్ ఆఫీసర్ కలవుల చంద్రశేఖర్, జి.అనిల్ కుమార్, సెంట్రల్ కమిటీ ఆర్గనైజర్ జిమిడి, మల్లేష్, కేంద్ర కమిటి మెంబర్ పొనగంటి అంకూసేరు. తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**కొత్తగూడెం, జనవరి02(కెరటం ప్రతినిధి)**

ఈ నూతన సంవత్సరంలో అంతా శుభమే జరిగి ప్రతి ఒక్కరూ ఆరోగ్యం ఆనందం ఐశ్వర్యంతో వర్ధిల్లాలని, ముఖ్యంగా విద్యార్థులందరూ కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని నిమ్మల గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులందరికీ స్వీట్‌లను కేకులను అంతేగాక ఆచార్య డాక్టర్ మద్దెల స్వయంగా సామాజిక సందేశంతో రూపొందించిన గ్రీటింగ్ కార్డును గౌరవ అతిథిగా విచ్చేసిన సర్పంచ్ బండి రమేష్ చేతుల మీదుగా అందరికీ అందించారు. అంతేకాకుండా పాఠశాలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఇప్పుడు గురుకులంలో విద్య నభ్యసిస్తున్న పూర్వ విద్యార్థిని వైష్ణవికి కూడా కేకులు స్వీట్లు గ్రీటింగ్ కార్డులను అందించారు. ఈ నూతన సంవత్సర ఆత్మీయ కార్యక్రమంలో సర్పంచ్ బండి రమేష్ ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ సహ ఉపాధ్యాయులు ఎండి షఫీ అహ్మద్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ టి.రజిత, వంట ఏజెన్సీ లావణ్య, వైష్ణవి, విద్యార్థులు పాల్గొన్నారు.

